అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శనివారం 05 ఆగస్టు 2023

ప్రాజెక్టును ఆధునీకరించాలి

నవతెలంగాణ-జన్నారం

కడెం ప్రాజెక్టును ఆధునీకరించి ఆయకట్టు చివరి పంట పొలాలకు నీరందించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు పార్టీలకు చెందిన నాయకులు రైతులు కలిసి కడెం ఆయకట్టు అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మిక్కిలినేని రాజశేఖర్, గౌరవ సలహాదారులుగా ఏనుగు సుభాష్‌రెడ్డి, కో కన్వీనర్లుగా తాళ్లపల్లి రాజేశ్వర్, గోలి చందు, బోర్లకుంట ప్రభుదాస్, కనికారం అశోక్, అల్లం వెంకటరాజం, అజ్మీర నందు నాయక్, సయ్యద్ ఫసియుల్లా, ఉప్పుల విజయ్, బెడద గోపాల్, బొంతల లక్ష్మణ్, మామిడి విజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు భారీ వరద చేరిందన్నారు. పెనుముప్పు త్రుటిలో తప్పిందన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధగా చూపించి ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.

గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని రెబ్బెన, ఇందిరానగర్, మాధవాయిగూడ, కొండపల్లి, ఖైర్‌గాం గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్య పనులను పరిశీలించారు. అదేవిధంగా శ్మశానవాటిక, డంపింగ్‌యార్డులో చేపడుతున్న పనులను, ఎరువుల తయారీ విధానం గురించి పలు సూచనలు చేశారు. పల్లె ప్రకృతివనంలో నిర్వహిస్తున్న నర్సరీలను సందర్శించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో రికార్డులను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుద్య పనులను సక్రమంగా చేసి నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, రాజ్యలక్ష్మి, పార్వతి, వడాయి శాంత, కార్తీక్, సెక్రటేరీల డీఈఓ అశోక్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ వెంకటస్వామి, సెక్రటరీలు రవీందర్, నర్మద, నరేష్, నాజర్, సాధన, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల్లో ఉత్తర్వుల గుబులు..!

- రిమ్స్‌లో 39 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్న ఆర్థికశాఖ
- ఈ స్థానాల్లో వీఆర్‌ఏలను సర్దుబాటు చేసే యోచన
- తొలగిస్తారేమోనని అవుట్‌సోర్సింగ్ సిబ్బందిలో ఆందోళన
- ఈ ఉద్యోగాన్నే నమ్ముకొని బతుకుతున్నామని ఆవేదన

రిమ్స్‌లో ఉద్యోగ ఖాళీలున్నట్లు ఆర్థికశాఖ జారీ చేసిన ఉత్తర్వులు.. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. ఒకరికి న్యాయం చేయడం కోసం మాకు అన్యాయం జరుగుతుందోమోనని భయపడుతున్నారు. పదిహేనేండ్లుగా ఈ ఉద్యోగాన్నే నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న తమ ఉద్యోగానికి ఎసరు పెట్టేలా తాజా ఉత్తర్వులు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రిమ్స్‌లో పోస్టులన్నింటిలో ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తుండగా.. ప్రభుత్వం రికార్డు అసిస్టెంట్, స్లీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చూపించడంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కలవరపాటుకు గురవుతున్నారు. శుక్రవారం రిమ్స్‌లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడు వినిపించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

"పదిహేనేండ్ల నుంచి అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన రిమ్స్‌లో పనిచేస్తున్నాం. నిరంతరం పరిశుభ్రతతో పాటు అన్ని రకాల విధులు నిర్వర్తిసూ ఆస్పత్రి అభివృద్ధిలో భాగస్వాములయ్యాం. ఇన్నాండ్లు ఈ ఉద్యోగాన్ని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. తాజాగా ఆర్థికశాఖ 39 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు ఉత్తర్వులిచ్చింది. దీంతో తమను విధుల నుంచి తొలగిస్తారేమోనని ఆందోళన కలుగుతోంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలి". ఇదీ రిమ్స్‌లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రిమ్స్ ఆస్పత్రితో పాటు మెడికల్ కళాశాల మంజూరైన నాటి నుంచి అవుట్ సోర్సింగ్ పద్ధతిన 208 మంది ఉద్యోగులు, సిబ్బంది పని చేస్తున్నారు. 2004 నుంచి ఆస్పత్రితో పాటు మెడికల్ కళాశాలలో స్లీపర్లు, రికార్డు అసిస్టెంట్లుతో పాటు వివిధ విభాగాల్లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్నారు. చాలీచాలని వేతనం వస్తున్నా..ఇదే జీతాన్ని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో నెలనెలా సక్రమంగా వేతనాలు రాకపోయినా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. పదిహేనేండ్ల నుంచి రిమ్స్ ఆస్పత్రి అభివృద్ధిలో భాగస్వాములయ్యారు. నిరంతరం శుభ్రంగా ఉంచుతూ రోగులు, సందర్శకుల మన్ననలు పొందుతున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా చేస్తుందనే నమ్మకం, ఆశతో పనిచేస్తున్నారు. కరోనా వంటి కష్టకాలంలోనూ



రోగులకు సేవలందించారు. తాజాగా ప్రభుత్వం నుంచి ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఉత్తర్వులు రావడంతో అభద్రతా భావానికి లోనవుతున్నారు.

అనుమానం ఎందుకంటే..!

ప్రభుత్వం ఇటీవల గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్‌ఏ)లను రెగ్యూలర్ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిని ఆయా శాఖల్లో ఖాళీలు ఉన్న చోట్ల భర్తీ చేయాలని ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో వివిధ శాఖల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఆర్థికశాఖ వివరాలు వెల్లడించింది. వీటి ప్రకారం భర్తీ ప్రక్రియ చేపట్టాలని సూచించింది. ఇందులో భాగంగానే రిమ్స్‌లోనూ 39రికార్డు అసిస్టెంటు, స్లీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. వాస్తవానికి ప్రస్తుతం ఈ పోస్టుల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పనిచేస్తున్నారు. ఖాళీలు లేకపోయినా ప్రభుత్వం ఖాళీలు ఉన్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో ఒప్పంద ప్రతిపాధికన పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తాజాగా జారీ చేసిన ఉత్తర్వులు వారి ఉపాధికి ఎసరు పెడతాయని భావిస్తున్నారు. ఇప్పటికే అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించి వీరి స్థానంలో వీఆర్‌ఏలను నియమిస్తారనే ప్రచారం జరగడంతో రికార్డు అసిస్టెంట్లు, స్లీపర్లు భయాందోళన చెందుతున్నారు. ఏండ్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ఖాళీల సమాచారం పంపించాం : జైసింగ్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్

ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో చెప్పలేదు. రిమ్స్‌లో రికార్డు అసిస్టెంట్లు, స్లీపర్ పోస్టుల ఖాళీల వివరాలు అడిగారు.ఖాళీల వివరాలు పంపించడంతో పాటు వాటిల్లో ప్రస్తుతం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నట్లు సమాచారం పంపించాము.

వరద సాయం కింద జిల్లాకు రూ.500కోట్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న



ఆసిఫాబాద్ : గత నెలలో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో రైతాంగంతో పాటు ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని, జిల్లాలో జరిగిన నష్టానికి రూ.500 కోట్లు కేటాయించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, వందల ఎకరాలు పంట నష్టం జరిగిందన్నారు. వారందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తుంపల్లి వాగు వరదలో ఇద్దరు గల్లంతయ్యారని ఇప్పటివరకు వారి ఆచూకీ తెలియకపోవడం అధికారుల వైఫల్యానికి అద్దం పడుతుందన్నారు. వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, చనిపోయిన రెండు కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఆయన రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో అనేక బ్రిడ్జిలు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షం పడితే బయట ప్రపంచంతో కొన్ని గ్రామాలకు సంబంధాలు తెగిపోతున్నాయని, వీటన్నింటిని సవరించాలంటే 500 కోట్ల నిధులు వెంటనే జిల్లాకు కేటాయించాలన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్, గొడిసెల కార్తీక్, రాజేందర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గొంతెత్తిన ఎమ్మెల్యే



ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో గొంతెత్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో వంతెనలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హై లెవెల్ వంతెనలు రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖ మంత్రిని కోరారు. గత నెలలో కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో ముగ్గురు వ్యక్తులు కొట్టుకపోయి మరణించడం బాధ కల్గించిందన్నారు. నియోజకవర్గంలోని తుంపెల్లి, కరంజివాడ, జనకపుర్, వాడిలోద్ది, లోకారి, నంబాల, కనర్ గమ్, బారిక్ రావు గూడ, గున్నుర్, పిట్టేగుడ, కొద్దిగుడ, బుగ్గగూడ, అప్పపల్లి, గొండ్ కొసరా, లెండిగూడ, రాంపూర్ వాగులపై హైలెవల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ దశలో ఉన్న గుండి, అనార్పల్లి, కిషన్ నాయక్ తండా, అమీన్ గూడ, పవన్ మడుగు వంతెనలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రహదారులు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సొంత నిధులతో లోలెవల్ కల్వర్టుకు మరమ్మత్తులు



దహెగాం : మండల కేంద్రానికి సమీపంలో కల్వాడకు వెళ్లే దారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లోలెవల్ వంతెన పూర్తిగా కోతకు గురైంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో జెడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు శుక్రవారం తన సొంత నిధులతో మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో మరమ్మత్తు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, నాయకులు పుప్పాల సంతోష్, దందెర వెంకన్న, మధూకర్, మురారీ, సునీల్, శంకర్, పుప్పాల శ్రీనివాస్, మహేష్‌గౌడ్, నాగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణానికి రూ.50వేల విరాళం

జన్నారం : మండలంలోని చింతగూడ గ్రామ సమీపాన ఉన్న పవిత్ర గోదావరి నది ఒడ్డున వెలిసిన శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ ఆవరణంలో షెడ్డు నిర్మాణానికి కరీంనగర్‌కు చెందిన జోగినపెల్లి రఘుపతిరావు, సాగి నరేందర్‌రావు 50వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ బీర్పూర్ మల్లేష్, వైస్ ఎంపీపీ సుతార్ వినయ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం వారి సౌకర్యార్థం నెల రోజుల లోపు షెడ్డు నిర్మించాలని ఆలయ కమిటీ చైర్మన్‌కు దాతలు సూచించారు. భక్తులు ముందుకు వచ్చి, ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు శ్రీపతి మల్లేష్, శ్రీపతి కిషన్, పొనుగోటి రామారావు, భక్తులు పాల్గొన్నారు.

షణ్ముక ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

పెంచికల్‌పేట్ : కాగజ్‌నగర్ పట్టణంలో గల షణ్ముక మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు విశేష లభించింది. పోతపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 170 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి షుగర్, రక్తహీనత పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యశిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ బిజియా ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. షణ్ముక మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆడపిల్ల జన్మిస్తే ఉచిత వైద్యసేవలందిస్తున్నట్టు తెలిపారు.

8న చలో కాగజ్‌నగర్‌ను విజయవంతం చేయాలి

పెంచికల్‌పేట్ : 8న చలో కాగజ్‌నగర్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఎంఆర్‌పీఎస్ ఎంఎస్‌సీ ఇన్‌చార్జి కామ్లె బాలాజీ, జిల్లా కన్వీనర్ కోంద్ర బ్రహ్మయ్య అన్నారు. కాగజ్‌నగర్‌లోని మైనార్టీ ఫంక్షన్‌హాల్లో ఎస్‌సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్ధత గురించి చర్చిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ పిట్టల సత్యనారాయణ, పెంచికల్‌పేట్, బెజ్జూర్ ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు ఇప్ప నాగేష్, తిరుపతి, ఎంఆర్‌పీఎస్ నాయకులు మహేష్, వెంకటేశ్, కిరణ్, సురేష్, బిట్టు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కేసీఆర్ : కోనేరు కృష్ణారావు



నవతెలంగాణ - దహెగాం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుల కోసం రైతుబంధు అందించడం జరుగుతుందన్నారు. అలాగే కుటుంబంలో రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ. 5లక్షల రైతుబీమా అందించి కుటుంబాన్ని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నమాటకు కట్టుబడి రుణమాఫీ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, జెడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్, నాయకులు ప్రసాద్ రాజు, పుప్పాల శ్రీనివాస్, పుప్పాల సంతోష్, మధూకర్, నాగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులకు మేలు చేసేలా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్‌లు పాలె సుధాకర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోటపల్లి : మండలంలోని జనగామ గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీ మారిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేస్తానని కేసీఆర్ చెప్పిన విధంగా రైతులను రాజు చేశాడని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తూ రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుర్గం వెంకటస్వామి, మాజీ సర్పంచ్ భూతం కిష్టయ్య, రైతు సమన్వయ అధ్యక్షులు కడార్ల రాజన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా కె.రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా కలెక్టరేట్లో సూపరింటెండెంట్(ఓఎస్‌డి) గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. గతంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రామ్మోహన్‌రావు పెద్దపల్లికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌ను కార్యాలయ సిబ్బంది కలిసి శాలువా కప్పి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి పోచయ్య, ఆర్ఐ చిన్ను, సర్వేయర్ భరత్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం : తహసీల్దార్‌గా బత్తుల విశ్వంబర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన ముస్త్యాల వాసంతి పెద్దపల్లి జిల్లా రామగిరికి బదిలీపై వెళ్లగా, నిర్మల్ జిల్లా నుండి విశ్వంబర్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఆర్ఐ అరుణ, టెక్నికల్ అస్టెంట్ ప్రభు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

జన్నారం : తహసీల్దార్‌గా వనజారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు భానుచందర్, గంగరాజ, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన ఇట్యాల కిషన్ జగిత్యాలకు బదిలీ అయ్యారు. వనజారెడ్డి ఆదిలాబాద్ నుంచి వచ్చారు.

దహెగాం : తహసీల్దార్‌గా శుక్రవారం డి.కవిత బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీ ప్రక్రియలో భాగంగా మంచిర్యాల జిల్లా నుండి మండలానికి వచ్చిన ఆమెను రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య, ఆర్ఐలు నాందేవ్, శృతి, జూనియర్ అసిస్టెంట్ నాగభూషణం పాల్గొన్నారు.

కాసిపేట : తహసీల్దార్‌గా వేణుగోపాల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపపల్లి జిల్లా నుంచి బదిలీపై వచ్చి తహసీల్దార్‌గా విధుల్లో చేరారు.

ఆపదలో అండ సీఎం రిలీఫ్ ఫండ్



నవతెలంగాణ-భీమారం

ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భుక్య రాజ్‌కుమార్ నాయక్ అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన పెదం లక్ష్మికి మంజూరైన సీఎం సహాయక నిధి చెక్కును శుక్రవారరం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండే పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ గతంలో ఎన్నడూ లేని ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడేనని కొనియాడారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు పేదలకు సక్రమంగా అందేది అంటే ఒక్క కేసీఆర్ ప్రభుత్వంలో సాధ్యమని అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రగతిని కోరేది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. అలాంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజల తరుపున నుండి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి ఉప సర్పంచ్ పెదం శంకర్, రైతు బంధు అధ్యక్షులు గోదారి ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జి సోదరి మల్లేష్, నాయకులు ధరవత్ సారయ్య నాయక్, నీలాల తిరుపతి, పెదం కిరణ్ పాల్గొన్నారు.

బూటకపు అట్రాసిటీ కేసుకు యువకుడి బలి

- కేసు వాపస్ కోసం రూ.2లక్షలు డిమాండ్
- డబ్బులు చెల్లించినా ఆగని వేధింపులు

నవతెలంగాణ-దండేపల్లి



మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన సందెల శశి బూటకపు అట్రాసిటీ కేసుకు బలి అయ్యాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిసిన వివరాల ప్రకారం..రడపాక బాపు, రడపాక పోతలింగు, ముల్కల సురేష్, సుద్దాల సాలవ్వ, సుద్దాల అరుణ్ బూటకపు అట్రాసిటీ కేసులో మృతుడు శశిని బెదిరించారు. తమకు రూ. 2లక్షలు ఇస్తేనే పెట్టిన కేసును వాపసు తీసుకుంటామని బేరం కుదుర్చుకున్నారు. ఇటీవల జరిగిన మొహరం వేడుకల్లో ఇరువురికి వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఇది అదునుగా భావించిన వారు కులాన్ని అడ్డుపెట్టుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయించినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు లక్షలు ఇస్తేనే కేసు వాపసు తీసుకుంటామని బేరం కుదుర్చుకున్నారు. ఆ మొత్తాన్ని చెల్లించిన కూడా శశిపై వేధింపులకు పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా శశిపై నాన బూతులు తిడుతూ భౌతిక దాడులకు సైతం పాల్పడినట్లు వారు తెలిపారు. వారు పెట్టే హింసను తట్టుకోలేక మనస్థాపానికి గురై గత నెల 30న పురుగులమందు తాగాడు. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. సరైన విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మృతుడి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ-జన్నారం

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, తపాలాపూర్ సర్పంచ్ నైనాల తిరుపతి అన్నారు. శుక్రవారం తపాలాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రం-1,3లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, అనంతరం చిన్నారులతో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా తల్లి మొర్రిపాలు తాగించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ సతీష్, సందీప్, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్, అంగన్వాడీ టీచర్స్ కవిత, సునీత, శ్రీవాణి గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

తాండూర్ : గర్భిణులు ప్రసూతి సమయంలో అధిక పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత తెలిపారు. శుక్రవారం మండలంలోని బోయపల్లిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కుటుంబ సభ్యులు గర్భిణులకు, బాలింతలకు మంచి ఆహారాన్ని అందించి సహకరించాలని కోరారు. అంగన్వాడీల ద్వారా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పూలవతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అచలాపూర్‌లో సూపర్వైజర్ స్వరూపరాణి సర్పంచ్ శంకరమ్మతో కలిసి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

రెబ్బెన : గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, ఎంపీటీసీ హరిత సూచించారు. శుక్రవారం మండలంలోని గంగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలకు, గర్భిణులకు, మహిళలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. అదేవిధంగా గంగాపూర్ గ్రామ పంచాయతీలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం, పిల్లలకు అన్న ప్రాసన చేశారు. పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిసోందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమా, అర్చన, కల్పన, జ్యోతి, షాదికభేగం, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలి

- జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుండి పదో తరగతి విద్యార్థులు ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ నామినేషన్లకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పాఠశాల నుండి ఐదు నామినేషన్లు ఈ నెల ఏడో తేదీలోగా పూర్తి చేసేలా ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పది వేల ఉత్తమ ప్రయోగాలను ఎంపిక చేస్తారని, ఇందులో ప్రతీ ఒక్క ప్రాజెక్టుకు రూ. 10 వేలను కేంద్ర ప్రభుత్వం నేరుగా విద్యార్థి బ్యాంక్ ఖాతాలోకి పంపిస్తుందని తెలిపారు. ఈ డబ్బులను ప్రాజెక్టు తయారీకి వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి గడ్డం భిక్షపతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎన్నికైన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో ఎన్నికైన ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికవుతాయని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన 60 ప్రాజెక్టుల విద్యార్థులకు పేటేంట్ ఇవ్వడంతో పాటు రాష్ట్రపతి భవన్‌లో విందు ఏర్పాటు ఉంటుందని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే సుకురా ఎగ్జిబిషన్‌కు కూడా జాతీయ స్థాయి ప్రాజెక్టులు ఎన్నికయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్నికైన విద్యార్థులకు త్రిబుల్ ఐటీలో ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నజీర్‌అహ్మద్, రిసోర్స్ పర్సన్‌లు మామిడాల తిరుపతయ్య, వైరాగడె లక్ష్మణ్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
శనివారం 05 ఆగస్టు 2023

ఉట్నూర్ ఆర్డీఓగా దివాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఉట్నూర్



ఉట్నూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా దివాకర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పని చేసిన కదం సురేష్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేసిన దివాకర్‌రెడ్డి పదోన్నతిపై ఉట్నూర్‌కి వచ్చారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజనల్ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

జలధారను పొదుపుగా వాడుకోవాలి

నవతెలంగాణ-పెంబి



బావి తరాలకు నీటి సమస్య ఏర్పడకుండా జలధారను పొదుపుగా వాడుకోవాలని కేంద్రం ప్రత్యేకాధికారి సునిల్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లోతొర్య తండను ఆయన పరిశీలించారు. లోతొర్య తండా గ్రామంలో ఏర్పర్చిన రెస్ వాటర్ రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంత, నిర్మాణం చేపట్టిన పనులను సర్వే చేపట్టారు. ప్రతి నీటి బొట్టును బొట్టును ఒడిసి పట్టాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాంకిబాయి, ఉప సర్పచ్ ప్రణీత, రూప్ సింగ్, జెడ్పీ సీఈఓ సుదీర్ బాబు, డీఆర్డీఓ విజయ లక్ష్మి, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ రత్నాకర్‌రావు, గంగాదర్ పంచాయితీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ అసిస్టెంట్లు అంగన్ వాడి టీచర్ పాల్గొన్నారు.

రిమ్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- కలెక్టర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ కళాశాలలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రిమ్స్‌లో నిర్విరామంగా నిస్వార్థంగా సేవలందిస్తున్నామని అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలోనూ వ్యాక్సినేషన్ జయప్రదంలోనూ కీలక పాత్ర పోషించామని అన్నారు. కళాశాల నిర్వహణలోనూ ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. 208 మంది ఎప్పటికైనా పర్మినెంట్ అవుతామనే ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందనే నమ్మకంతో పనిచేస్తున్నామని అన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, రిమ్స్ నాయకులు ఎం.రవీందర్, జాహీద్, వెంకటేష్, రాకేష్, హరికేతన్, సంజీవ్, శ్రీనివాస్, సోహెల్, అంజేష్ పాల్గొన్నారు.

7 నుండి 14 వరకు పలు రైళ్ల రద్దు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాజీపేట-బల్లార్షా సెక్షన్‌ల మధ్య నడిచే పలు రైళ్లను ఈ నెల ఏడో తేదీ నుండి 14వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

రద్దు చేసిన రైళ్లు ఇవే

17003	కాజీపేట- సిర్పూరు టౌన్ (రామగిరి)	07నుండి 13 వరకు
17004	బల్లార్షా-కాజీపేట (రామగిరి)	07 నుండి 13 వరకు
17033	భద్రాదలంరోడ్-బల్లార్షా (సింగరేణి)	08 నుండి 14 వరకు
17034	సిర్పూరు టౌన్-భద్రాచలంరోడ్‌సింగరేణి	07 నుండి 13 వరకు
07766	సిర్పూరు-కరీంనగర్(పుష్‌పుల్)	07 నుండి 13 వరకు
07765	కరీంనగర్-సిర్పూరుటౌన్ (పుష్‌పుల్)	08 నుండి 14 వరకు
17035	కాజీపేట-బల్లార్షా (బల్లార్షా ఎక్స్‌ప్రెస్)	07 నుండి 13 వరకు
17036	బల్లార్షా-కాజీపేట (కాజీపేట ఎక్స్‌ప్రెస్)	08 నుండి 14 వరకు

నష్టపరిహారం అందించాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఎకరానికి రూ.20వేలు నష్టపరిహారం రైతులకు అందించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నెల అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సిరిచల్మ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రైతులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కంచన్ లక్ష్మణ్, షేక్ ఇమామ్, సుదర్శన్‌గౌడ్, లచ్చన్న, రాజేశ్వర్, కళ రవి, కృష్ణ, కోటేశ్వర్, గంగాధర్, ప్రవీణ్ రెడ్డి, గోవర్ధన్, రాజావళి, గంగారాం, భూమన్న, కిరణ్ రెడ్డి, రాజు, మండల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విద్య బలోపేతానికి పోస్టులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యను బలోపేతం చేసేందుకు ఉద్యోగాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్‌ని కలిసి సమస్యలపై విన్నవించి, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యను బలోపేతం చేసేందుకు ఏజెన్సీ డీఈఓ, డిప్యూటీ డీఈఓ, మండల స్థాయిలో టీడబ్ల్యూ ఎంఈఓలతో పాటుగా క్రీడల పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో డీఎస్ఓ, డివిజనల్ డీఎస్ఓ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. పీఓను కలిసిన వారిలో గిరిజన జిల్లా క్రీడల అధికారి పార్థసారథి, పీడీలు హేమంత్, భూక్య రమేష్, లక్ష్మణ్, రవీందర్, శ్రీనివాస్, రాములు, మారుతి ఉన్నారు.

ఇండ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పల్సి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలతో దాదాపు 60 ఇండ్లు కూలిపోయాయని, ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పాటిల్ అన్నారు. శుక్రవారం వరదలతో ఇండ్లు కూలిపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలకు ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు, బియ్యం, రైతులకు సంబంధించిన ఎరువుల బస్తాలు తడిసిపోయాయని అన్నారు. ఇటీవల భారీ వర్షాలకు పల్సి గ్రామంలో ఉన్న వందలాది మంది కుటుంబాలు పూర్తిగా రోడ్డున పడటం జరిగిందని అన్నారు. దీంతో ఇప్పటికైనా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుంచి గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరామర్శించి, వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ యోగిత కమలేష్, అజయ్, బీజేపీ కార్యకర్తలు, వరద బాధిత కుటుంబ సభ్యులు, యువకులు ఉన్నారు.

నూతన తహసీల్దార్లు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-బాసర



లక్ష్మణచాంద



దిలావర్‌పూర్

బాసర తహసీల్దార్‌గా శుక్రవారం పవనచంద్ర బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సంతోష్ బదిలీపై వెళ్లారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పవనచంద్రను కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అభిమాన్యు సిబ్బంది పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నూతన తహసీల్దార్‌గా డి.సరిత బాధ్యతలు స్వీకరించారు. ఈమె లోకేశ్వరం మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించి, బదిలీపై దిలావర్‌పూర్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఆర్ఐ సంతోష్, సిబ్బంది నర్సయ్య, సంతోష్‌లు పుష్ప గుచ్చం ఇచ్చి తహసీల్దార్‌కు స్వాగతం పలికారు.

సిరికొండ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నూతన తహసీల్దార్‌గా సుభాష్ చందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన వర్ణ బదిలీపై వెళ్లారు. మండల వాసుల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న వర్ణ, నూతన బాధ్యతలు చేపట్టిన సుభాష్‌చందర్‌ను తహసీల్దార్ సిబ్బంది, శాలువాలు కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నాయక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విలాస్, సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ సాజిద్, మండల సర్వేయర్ గణేష్, అమూల్, దేవిదాస్, నాగోరావ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండల నూతన తహసీల్దార్‌గా శ్రీలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్త బదిలీలలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి మండల కేంద్రానికి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కు రెవిన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ దేవిక, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సర్వేయర్ రమ్య, సిబ్బంది కిరణ్, వీఆర్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కుభీర్



కుభీర్

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పార్డి(బి)లో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.విఠల్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు రైతుబంధు, రైతుబీమా అందిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రూ.1లక్ష రైతు రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ కాస్త ఆలస్యమైనా పూర్తి స్థాయిలో రైతులకు రైతు రుణమాఫీ చేసేలా కృషి చేసి మొదటి రోజున41 వేల మంది రైతులకు169 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా మిగిలిన రైతులకు రైతుబంధు, మాదిరిగా విడతల వారిగా నెలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంతోష్, కుభీర్ సర్పంచ్ మీరా విజయ్‌కుమార్, సంజు, పార్డి(బి) ఉపసర్పంచ్ తుకారాం, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు శేరి సురేష్ వార్డు సభ్యులు లక్ష్మణ్, నారాయణ్, గణేష్, శేఖర్, రైతులు రాజలింగు, గంగయ్య, స్వామి, బి.సంతోష్, లింగి బాబు గ్రామస్తులు, రైతులు బీఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : రైతు రుణమాఫీ చేయడంతో రైతులో ఆనందం ఉందని బీఆర్ఎస్ నాయకులు కనక రమణ అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమన్న, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు గంగయ్య యాదవ్, బీఆర్ఎస్ కార్యకర్తలు కిషన్, రైతులు జడల గంగన్న, భూమన్న రామన్న పాల్గొన్నారు.

తలమడుగు : సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటనతో శుక్రవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కాటిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు రైతుబంధు, ఇన్సూరెన్స్, ఉచిత విద్యుత్ రుణమాఫీ ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో రైతులు బడిగరి స్వామి, ధనంజయరెడ్డి, నల్ల పద్మాకర్‌రెడ్డి, హనుమండ్లు, నారాయణ, ఆనంద్, దేవన్న మండల రైతులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ రూరల్



తలమడుగు

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..: ప్రేమేందర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వ్యక్తిగత శుభ్రతతో మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం డ్రై డే ఫ్రై డేలో భాగంగా పట్టణంలోని రాంనగర్ కాలనీలో డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్, వైద్యారోగ్య శాఖల సమన్వయంతో వ్యాధుల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సూచనలు చేశారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంచవద్దని సూచించారు. గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో ప్రభావితమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఆయా కాలనీలలో వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. పరిసరాల పరిశుభ్రతకు మున్సిపాలిటీ యంత్రాంగం విస్తృతంగా పారిశుధ్య పనులు చేపడుతోందని అన్నారు. ప్రజలు సైతం బాధ్యతగా మెలుగుతూ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను మురికి కాలువల్లో వేయకుండా మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని అన్నారు. అదేవిధంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. తాజాగా విస్తరిస్తున్న కండ్లకలక గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. తగు జాగ్రత్తలు పాటించడం ద్వార ఇన్ఫెక్షన్‌కు దూరంగా ఉండవచ్చని తెలిపారు. కండ్లకలక బారిన పడినవారు సైతం రెండు మూడు రోజుల్లో కోలుకుంటున్నారని అన్నారు. ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలు డ్రై డే లుగా పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డీఈ తిరుపతి, ఎస్సై నరేందర్, ఈర్ల దయాకర్, భూమన్న, వైద్యారోగ్య శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

ముత్నూర్‌ను మోడల్ జీపీగా తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని ముత్నూర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి, మోడల్ జీపీగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని ముత్నూర్ జీపీని సందర్శించారు. ఆ గ్రామంలో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. స్వచ్ఛ పరివేక్షణ్ కేంద్ర బృందం త్వరలో రానున్నారని అన్నారు. పంచాయతీలో చేపట్టిన ఇంటిటికి మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు, సామాజిక ఇంకుడు గుంతలు, ప్రతి కుటుంబంలో ఉండాలని అన్నారు. దానీతో పాటు పంచాయతీల వారిగా ప్రతీ రోజూ చెత్తా చెదారాన్ని తడి, పొడి చెత్తాగా వేరు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను సంరక్షించాలని అధికారులకు ఆదేశించారు. పంచాయతీలో వివిధ దుకాణాలో ప్లాస్టిక్‌లను నిర్మూలించాలని అన్నారు. స్వయం సహాయక గ్రూప్‌లను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. తాగు నీటి పథకాలను క్లోరినేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఎంపీడీఓ పుష్పలత, ఎంపీఓ సంతోష్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఇఓ సత్యనారాయణ, సర్పంచ్ తూమ్రం భాగుబాయి ఉన్నారు.

పాముకాటుతో రైతు మృతి

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన కాకర్ల ఆశన్న(60) అనే రైతు పాముకాటు వేయగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకర్ల ఆశన్న అనే రైతు బుధవారం ఎప్పటిలాగా తన చేను పనులకు వెళ్లగా అదే రోజు పాము కాటు వేయడంతో గమనించి, విషయం కుటుంబ సభ్యులకు తెలుపగా వెంటనే రిమ్స్‌కు తరలించి వైద్యం నిర్వహించగా గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కండ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరం

నవతెలంగాణ-కడెం



కండ్లకలక విషయంలో అప్రమత్తత అవసరమని నిర్మల్ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కండ్ల కలకపై అవగాహన కల్పించారు. కండ్ల కలక వచ్చినవారు నల్ల కళ్లద్దాలు ధరించి, మందులను తప్పకుండా వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) విరాళాల సేకరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వరదలతో నష్టపోయిన ప్రజల సహాకారానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా కురిసిన వర్షానికి పంటనష్టం, ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) విరాళాలు సేకరించి, వారికి నిత్యావసర వస్తువులు, ఇతర సహాయార్థం విరాళాలు సేకరిస్తుందని తెలిపారు. ప్రజలందరూ బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల, నాయకులు లింగాల చిన్నన్న, లలిత, పోచ్చన్న పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించేదెప్పుడు..?



నవతెలంగాణ-బాసర

ఎన్నికల హామీలో సీఎం కేసీఆర్ ప్రకటించిన నిరుద్యోగులకు రూ.3016 నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ఎప్పుడు ప్రకటిస్తుందోనని రాష్ట్ర టీజేఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులకు, నిరుద్యోగ భృతి కోసం ఆశగా ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. విద్యార్థి సంఘాలు మీడియా, పత్రికలపై నిషేధం లాంటి ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అన్నారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కూళ్లు, ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించడంలో ఫెయిల్ అయిన దుస్థితి బయట పడుతుందని ప్రభుత్వానికి భయం పట్టుకుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5000 వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇంటర్ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతార పోస్టులను త్వరగా భర్తీ చేయాలని లేని యెడల ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్, సతీష్, మీనాజ్, రాజు పాల్గొన్నారు.

12న చలో హైదరాబాద్

నవతెలంగాణ-కడెం

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కృష్ణారావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కడెం మండల కేంద్రంలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాల గురించి ప్రచారం నిర్వహించారు. భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారని వీరందరూ పాత పెన్షన్ విధానం లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు పరిచాయని అన్నారు. తెలంగాణలో కూడా త్వరలోనే పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. ఇటీవలే తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త రథయాత్ర ముగిసిందని అన్నారు. ఇదివరకే గ్రాట్యూటీని, కుటుంబ పెన్షన్‌ను సాధించుకున్నామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోరాటాలు చేసి సీపీఎస్‌ను రద్దు చేయించుకుందామని చెప్పి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ రద్దు కాక ముందే సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఆగస్టు 12న కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రెండు లక్షల మంది ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతున్నారని ఆయన గుర్తు చేశారు. మండల విద్యాధికారి మధుసుధన్ వీరికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నల రవీందర్, సుదర్శన్, వినోద్ కుమార్, దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-ఇచ్చోడ

ప్రస్తుత నేటి యుగంలో అన్ని రంగాల్లో కంప్యూటర్‌తోనే పనులు కొనసాగుతున్నాయని కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవడం వలన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ చెన్నాల రాజన్న తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర వృత్తి నైపుణ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాలుగు నెలల పాటు కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించారు. ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులందరికీ ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జన శిక్షణ సంస్థ అందించే శిక్షణ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ వర్ని సంతోష్, కంప్యూటర్ శిక్షకులు అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-చింతలమానేపల్లి



మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో శుక్రవారం వర్షాకాల సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అధికారి కుటుంబరావు అధికారులు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ డుబ్బుల నానయ్యా మాట్లాడుతూ కలుషిత నీరు తాగడం వల్ల వచ్చే వ్యాధులు, పరిశుభ్రతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మనోజి మండల్, టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ డుబ్బుల వెంకన్న, ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, వైద్యాధికారి అజీముద్దీన్, ఎంపీఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ సోమయ్య, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ-మందమర్రి

పట్టణంలోని 1వ వార్డ్ ఎస్సీ కాలనీలో డాక్టర్ డైసీ, సీహెచ్ఓ కె గంగాధర్, ఎంఎల్ హెచ్‌పి ఏఎన్ఎం అనిత, జ్యోతి, ఆశా ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. హెల్త్ క్యాంపు కోసం పట్టణంలోని కెకె2 వాసులు భారీగా తరలి వచ్చారు. వర్షాకాలంలో ఏర్పడుతున్న ఆరోగ్య సమస్యల దృష్ట్యా ప్రజల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎండి అబ్బాస్‌ని కాలనీ వాసులు అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సీనియర్ నాయకులు, సమన్వయ కర్త ఎండి అబ్బాస్, 1వ వార్డు అధ్యక్షులు వేముల నర్సయ్య, శ్రీధర్‌గౌడ్, అఖిలేష్ పాండే, యూత్ అధ్యక్షులు పైడిమల్ల అరుణ్, మహిళా నాయకురాలు అమృత, రమాదేవి పాల్గొన్నారు.

దర్జాగా సింగరేణి క్వార్టర్స్, ఖాళీ స్థలాలు కబ్జా..!

- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో ఖాళీ క్వార్టర్స్, సింగరేణి ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు దర్జాగా అక్రమించుకుంటున్నారు. సింగరేణి అధికారుల అండదండలతో అక్రమిస్తున్నారా? లేక మామూళ్లు అందుకొని చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో కొందరు బడా బాబులు శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్స్‌ను కూల్చివేసి విశాలవంతమైన నిర్మాణాలు చేపడుతున్నారు. కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఇటీవల ఎమ్మెల్యే బాల్క సుమన్ కమ్యూనిటీ హాల్ కోసం శంకుస్థాపన చేశారు. ఆ ప్రాంతంలో పక్కకు శిథిలావస్థలో ఉన్న సింగరేణి క్వార్టర్స్‌ను చదును చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. సుమారు 6గుంటలు కబ్జా చేశారు. అంతటితో ఆగకుండా కబ్జా చేసిన ప్రాంతంలో షెడ్డు ఏర్పాటు చేసి అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో శిథిలావస్థలో ఉన్న క్వార్టర్లను, ఖాళీ స్థలాన్ని సింగరేణి తన స్వాధీనంలోకి తీసుకొని స్థానికులకు ఉపయోగకరంగా ఉండే నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



స్థలాలను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

- వరద ముంపు, లోతట్టు ప్రాంతాలను సందర్శించిన జెడ్పి చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ



నవతెలంగాణ-కెరమెరి

ఇటీవల కురిసిన భారీ వర్షాలక కోతకు గురైన రోడ్లకు మరమ్మత్తులను సత్వరమే చేపట్టాలని జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని ఖైరి, అగర్ వాడ, ఉమ్రిగోండుగూడ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించారు. కొలాం గూడ నుండి దేవుడుపల్లి గ్రామం వరకు భారీ వర్షాలకు కోత కు గురైన రోడ్డును పరిశీలించారు. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నది పరిహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల నష్టపోయిన పంట పొలాల వివరాలు స్థానిక నాయకులను అడిగి తెల్సుకున్నారు. తిరుగు ప్రయాణంలో హట్టి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి, రోజు వారీ మెనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సాకడ గ్రామంలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పిటిసి సెడ్మకి ద్రుపతబాయి, వైస్ ఎంపిపి సయ్యద్ అబ్దుల్ కలాం, పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్ నాయక్, యూనిస్, సాంగ్వి సర్పంచ్ జగన్నాథ్‌రావు, ఎంపిటిసి సకారాం, నాయకులు పెందూర్ శ్రీనివాస్, కొట్రాంగే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాళీ పోస్టుల్లో ఉపాధ్యాయులను నియమించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జనకాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, పేరెంట్స్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్‌కె అయుబ్‌ఖాన్, ఎస్ఎంసి చైర్మన్ బాబాజీ మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి జనకాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారన్నారు. గతంలో ఇదే పాఠశాలలో ఆరు మంది ఉపాధ్యాయులు ఉండేవారని, డిప్యూటేషన్‌లో భాగంగా ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారన్నారు. 121 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లు మాత్రమే ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి పాఠశాలకు అవసరమైన మేరకు ఉపాధ్యాయుల కేటాయింపు చేయాలన్నారు. లేదంటే ఆందోళన ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కవిత, సతీష్, పద్మ, ప్రణీత, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యం



నవతెలంగాణ-నస్పూర్

కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమవుతుందని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్య, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్‌తో కలిసి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ సమావేశం నరసయ్య భవన్లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే వచ్చాయని, భవిష్యత్తులో కూడా హక్కుల సాధన ఏఐటీయూసీ వల్లే సాధ్యమని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, కోల్ ఇండియాలో అమలవుతున్న హైపవర్ కమిటీ వేతనాలను సింగరేణిలో కూడా వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం జీతాలు చెల్లించాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర ప్రత్యక్షంగా ఉందని, సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని, సింగరేణి ప్రాంతంలో ఖాళీగా ఉన్న క్వార్టర్లు కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచ్ అధ్యక్షులుగా దొడ్డిపట్ల రవీందర్, ఉపాధ్యక్షులు రాచర్ల చంద్రమోహన్, ఖాతరాజు ప్రభాకర్, కార్యదర్శి బూర వీరేశం, సహాయ కార్యదర్శిగా చిలుక రామచందర్, కామెర వేణు, తిరుపతి, చారి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాగరాజు, దనిశెట్టి లక్ష్మీ, స్వప్న కోశాధికారిగా పల్లె సత్యం ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-కాసిపేట

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో వాసాల ప్రభాకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని గోండుగూడ, సంద్రల్పాడ్ పాఠశాలలను ఎంఈవో అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. లంబాడితాండ(కె)లో నడుస్తున్న తొలిమెట్లు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అబ్దుల్ లతీఫ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సోనేరావు, శహనాజ్ బేగం, సీసీవో రాంబాబు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మత్తులు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పోతపెల్లి గ్రామ పంచాయతీలో తాగునీటి పైపులైన్ చెడిపోవడంతో శుక్రవారం సర్పంచ్ దాసరి చంద్రమౌళి పైపులైన్‌కు మరమ్మత్తులు చేయించారు. 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన బోర్‌వెల్ నుండి గ్రామానికి నీటి సరఫరా చేస్తున్నారు.

దూరవిద్యలో పదో తరగతి ప్రవేశాలు

నవతెలంగాణ-దండేపల్లి

2023-24 సంవత్సరానికి దూరవిద్య విధానంలో చదువుకునేందుకు ప్రవేశాల కొరకు ఆసక్తిగల అభ్యర్థులు దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ఓపెన్ స్కూల్ సమన్వయకర్త సంఘర్ష్ రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఆగస్టు 10 చివరి తేదీ అని, గడువులోపు ప్రవేశ రుసుము దగ్గరలోని మీసేవ కేంద్రాలలో చెల్లించి రశీదుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పాఠశాలలో అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు 8309769067 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎలుకపెల్లి గ్రామానికి చెందిన రాచకొండ మారుతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్‌లు సుధాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్ మడె శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ తరపున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రెబ్బెన పీఏసీఎస్ చైర్మన్ కార్నాదం సంజీవ్‌కుమార్, తక్కళ్లపల్లి ఎంపీటీసీ సంఘం శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహేందర్, రోళ్లపాడు ఉప సర్పంచ్ మద్ది శ్రీనివాస్‌గౌడ్, కొడిపె వెంకటేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమణ దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్‌తో కలిసి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చేయాలన్నారు. పరిశుభ్రత కోసం తమ ప్రాణాలను ఫణంగా పెడుతున్న కార్మికుల బాధలు పట్టించుకోవాలన్నారు. అంతకుముందు బాబాపూర్ గ్రామపంచాయతీలో ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి చెత్త తొలగిస్తున్న విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి సత్తయ్య, రమేష్, వెంకన్న, పురాన్, సంజీవ్, తిరుపతి, సందీప్, బాపు, గ్రామ పంచాయతీ కార్మికులు మాట్లరాజు, శ్రీనివాస్, శంకర్, నాగేశ్వర్, సమ్మయ్య, లింగయ్య, పద్మ, లక్ష్మి, తాహెర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీపై ప్రజావేదిక



నవతెలంగాణ-భీమారం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిధిలోని 11 గ్రామ పంచాయితీలకు సంబంధించి 1 జనవరి 2021 నుంచి 31 మార్చి 23 వరకు నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక బృందాలు తనిఖీ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయి సామాజిక తనిఖీ ఆవశ్యకత చాలా ముఖ్యమైందన్నారు. ఉపాధి లబ్దిదారులు సామాజిక తనిఖీలో పాల్గొనడం ద్వారా తమ వరకు అందే పథకాలపై పూర్తి అవగాహన పొందడమే గ్రామస్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. తనిఖీ అనంతరం అభివృద్ధి రాబడి వ్యయాలపై పూర్తి నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్, అంబుడ్స్ పర్సన్ కె.శివరాం, క్వాలిటీ కంట్రోల్ అధికారి చంద్రశేఖర్, సహాయ కార్యక్రమాధికారి, ఎస్.శంకరమ్మ, సి.ఎల్.ఆర్.సి. సదానందం, అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఎస్.ఆర్.పి. భగవంతరావు, జెడ్పీటీసీ భుక్య తిరుమల, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిఓ సతీష్‌రెడ్డి, ఎపిఓ జీనత్ పాల్గొన్నారు.

హెచ్ఐవి నివారణలో యువత భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హెచ్ఐవి నివారణలో యువత భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి రామకృష్ణ తెలిపారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం సహకారంతో అంతర్జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా రెడ్ రిబ్బన్ రన్-2023, 5 కె రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి నివారణలో యువత భాగస్వాములు కావాలన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్‌లో చేరి జీవిత నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డిపిఓ ధరమ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, మాస్ మీడియా అధికారి రషీద్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్యాంలాల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ కోఆర్డినేటర్ రమేష్, ఐసిటిసి కౌన్సిలర్ సతీష్ హరీష్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, చేతన స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలల సంరక్షణ సమితి కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణం ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాలల సంరక్షణ సమితి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ విద్యావతి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడం, బాలలను సంరక్షించేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. కౌన్సిలర్ విద్యావతి ఛైర్మన్‌గా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కన్వీనర్‌గా 13 మంది సభ్యులతో వార్డు స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ జమున, ఎఎన్ఎంలు సుమతి, రమ, సీఓ అరుణ, ఆశ కార్యకర్త సరస్వతి, అంగన్‌వాడి కార్యకర్త రాణి పాల్గొన్నారు.

సీఐటీయు జిల్లా ప్రథమ మహాసభలు వాయిదా



నవతెలంగాణ-ఆసిఫాబాద్‌రూరల్

కాగజ్‌నగర్ పట్టణంలో ఆగస్టు 6న జరగాల్సిన సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలు వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోకేష్, ముంజం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల ఆగస్టు 6న జరగాల్సిన ప్రథమ మహాసభలు వాయిదా వేశామని, తిరిగి ఆగస్టు 27, 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా నాయకుడు రాజేందర్ పాల్గొన్నాడు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ - పెంచికల్‌పేట్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించాలని ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం అశోక్, మండల అధ్యక్షుడు ఆలం సకారాం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9న జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం నిర్మాణం కోసం భూమిపూజ చేయనున్నట్టు తెలిపరు. ఆదివాసులందరు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో భుజంగ్‌రావు, సిడాం శంకర్, మల్లేష్, మధూకర్, భాస్కర్, ఆదివాసులు పాల్గొన్నారు.

ఆదివాసీ రాజకీయ చైతన్య సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - కౌటాల

ఆదివాసుల రాజకీయ చైతన్య సభను విజయవంతం చేయాలని ఐటీడీఏ డైరెక్టర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జగదాంబ ఫంక్షన్‌హాలులో వచ్చే ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆదివాసుల రాజకీయ చైతన్య సభను నిర్వహిస్తామని తెలిపారు. కౌటాల, చింతలమానేపెల్లి, బెజ్జూర్ మండలాల నుండి ఆదివాసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నిత్యావసర సరుకులు అందజేత



నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రానికి చెందిన బురసా ఎర్రయ్య భార్య మనస్థాపంతో ఆత్మహత్య చేసుకోగా ఆరుగురు ఆడపిల్లలున్న ఆ కుటుంబానికి పోలీసులు అండగా నిలిచారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎస్ఐ బి విక్రమ్ కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్ నాయక్, హెచ్‌సి జె మహేష్ ఉన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఎద్దును కాపాడడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఒర్రెలో జారిపడి మృతి చెందిన గంట చీకటి కుటుంబానికి ఎస్ఐ దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌సి మండల్ రాజ్‌కుమార్, విజయ్, సుమలత, సూచరిత, శ్రీలత, మయూరి, సర్పంచ్ స్వప్న రాందాస్ పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రం అందజేత



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్ఆర్పీ 3,3ఏ గని ప్రమాదంలో చనిపోయిన కృష్ణారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం సంజీవరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి ఉద్యోగి మరణించడం చాలా బాధాకరమైన విషయమని, ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. కృష్ణారెడ్డి కుటుంబానికి సింగరేణి సంస్థ ఎల్లవేళలా తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్ఓ టూ జీఎం రఘుకుమార్, ఇన్‌చార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు గోపాల్ సింగ్,ఏవీ రెడ్డి, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పిఓ కాంతారావు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
శనివారం 05 ఆగస్టు 2023

విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలో పనిచేసే వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ డ్యూటీ చేయాలని ఓపీ రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ రాయాలని అన్నారు. ముగ్గురు వైద్యులు ఎనిమిది గంటలు డ్యూటీగా 24 గంటలు సేవలందించాలని సూచించారు. ముందుగా వైద్యం అందక మృతి చెందిన దేద్రా గ్రామానికి చెందిన పరశురాం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతికి గల పూర్తి వివరాలను పీఓకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు భీమ్‌రావు, శిల్ప, అలేఖ్య, హెచ్ఈఓ సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలన్‌పూర్ సర్పంచ్‌గా కోవ భీంరావు

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని బాలన్‌పూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్‌గా కోవ భీంరావ్ బాధ్యతలు చేపట్టారు. ముందు ఉన్న సర్పంచ్ అనివార్య కారాణాలతో పోలీస్ కస్టడీలో ఉండటంతో కలెక్టర్ అదేశానుసారం ఉప సర్పంచ్‌గా ఉన్న భీంరావుకు సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. దీనితో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయనకు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో కార్యదర్శి అవినాష్, గ్రామ పెద్దలు నిరంజన్, గోవింద్ ఉన్నారు.

ఇతర కార్మికులతో ఎలా పని చేయిస్తారు



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌రూరల్

ఓ వైపు గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుంటే అధికారులు ఇతర కార్మికులతో ఎలా పని చేయిస్తారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ ప్రశ్నించారు. శుక్రవారం భట్టుపల్లి పంచాయతీలో ఇతర కార్మికులతో అధికారులు పనిచేయిస్తుండగా వారిని అడ్డుకుని వెనక్కి పంపించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. సమగ్ర ఓటరు జాబితాను ఈ నెల 21 అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 1350 కంటే ఎక్కువ ఓటర్ల సంఖ్య ఉన్నా పోలింగ్ కేంద్రం పరిధిలో అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు. మొత్తం జిల్లాలో 9 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 4 పోలింగ్ కేంద్రాలను మరో చోటుకు మార్చడం జరిగిందని, ఓటర్లు వారి పోలింగ్ కేంద్రాన్ని జాబితాలో సరిచుకోవాలని తెలిపారు. జిల్లాలో 592 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో ఆదిలాబాద్ నియోజక వర్గంలో 290, బోథ్ నియోజక వర్గంలో 302 ఉన్నాయని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలని రాజకీయ పార్టీల



ప్రతినిధులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్నిపార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జంగిలి ప్రశాంత్, రాము, దినేష్ మాటొలియా, భీంసేన్ రెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

రూ.500కే సిలిండర్ అందిస్తాం

- బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్



నవతెలంగాణ-ఇచ్చోడ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.5వందలకే సిలెండర్ అందిస్తామని బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రైతు డిక్లరేషన్ సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్ గురించి ప్రతి గ్రామంలో వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేపట్టే పలు అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ బ్లాక్ ప్రెసిడెంట్ మహమూద్ ఖాన్, మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, బజార్‌హత్నూర్ మండల అధ్యక్షులు సామాన్ పల్లి శేఖర్, నియోజకవర్గ మైనార్టీ చైర్మెన్ ముస్తఫా, జిల్లా జనరల్ సెక్రటరీ భీమన్న, మండల జనరల్ సెక్రటరీ చోలే ప్రభాకర్, మండల మైనార్టీ చైర్మెన్ రషీద్, మండల యూత్ అధ్యక్షులు నౌషాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షఫీ హైమద్, మధుకర్, బత్తుల లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో డ్రై డేలు నిర్వహించాలి



నవతెలంగాణ-తాండూర్

వర్షాల వల్ల గ్రామాల్లో నీరు నిలిచిన ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఉన్నందున డ్రై డేలు నిర్వహించి దోమల ఉధృతిని నివారించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాజీవ్ నగర్ గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆరోగ్య కమిటీలను తరచు సమావేశ పరిచి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. తడి పొడి చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలన్నారు. మురుగునీరు నిల్వలేకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. నర్సరి, డంపింగ్ యార్డు, క్రిమిటోరియం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పంచాయతీ కార్యదర్శి కల్పన, సర్పంచ్ కిస్టఫర్ ఉన్నారు.

నార్నూర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ సూచించారు. శుక్రవారం గుంజాల గ్రామపంచాయతీ పరిధిలోని సోంజిగూడలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలను పరీక్షించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ముందుగా పరిసరాలను పరిశీలించి, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిని పారబోయించి, నీటిలో ఉన్న చిన్న లార్వాలను వారికి చూపెట్టి వాటిద్వారా దోమలు ఎలా వృద్ధిచెందుతాయో తెలియజేశారు. ప్రతి రెండు మూడు రోజులకు ఒక్కసారి పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వైద్యశిబిరంలో సర్పంచ్ సావిత్రిబాయి, న్యానేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, వైద్యసిబ్బంది హిమబిందు, ఆశా నాగుబాయి ఉన్నారు.

దస్తురాబాద్ : మండలంలోని మున్యాల్, గుడి సీరియల్, బూత్కూర్ గ్రామాలలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల, వ్యక్తిగత శుభ్రత పట్ల గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పాత్రలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మారాజు పోసావా, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వరదలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

అకాల వర్షాలు, పెద్దవాగు వరద ఉధృతి వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని టీపీసీసీ మెంబర్ కోరెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వారసంతలో కాంగ్రెస్ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారసంతలో పలువురు రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలీండర్, వృద్ధ దంపతులకు రూ.ఐదు వేల పెన్షన్, ఇందిరమ్మ ఇంటికి రూ.ఐదు లక్షల సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, నిరుద్యోగులకు రూ.నాలుగు వేల భృతి మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అతహాబేగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యూసుఫ్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు అల్లూరి రాజు, దుర్గం భాస్కర్, అనూరుద్దీన్, శెంషొద్దీన్ పాల్గొన్నారు.

కనీస సామర్థ్యాలు పెంపొందించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో భాషా, గణిత పరమైన కనీస సామర్థ్యాలు పెంపొందించాలని, అప్పుడే విద్యార్థులు తర్వాతి తరగతులలో అన్ని విషయాలు అవగాహన చేసుకొని ముందుకు వెళ్లగలరని డీఈఓ టి.ప్రణీత ఉపాధ్యాయులకు సూచించారు. తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ శిబిరాల సందర్శనలో భాగంగా ఆదిలాబాద్ గ్రామీణ, పట్టణ మండలాలతో పాటు మావల మండల శిక్షణ శిబిరాలను శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జే.నారాయణ, డైట్ వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఎంఈఓ జయశీల పాల్గొన్నారు.

పంచాతీయ కార్మికుల వంటావార్పు



నవతెలంగాణ - రెబ్బెన

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ నెల రోజుల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని, లేనిపక్షంలో ఆగస్టు 10 నుండి గ్రామాల్లో నీళ్లు, విద్యుత్ పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం రెండు దఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జేఏసీతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగవెల్లి సుధాకర్, రమేష్, వెంకటేశ్, శ్రీనివాస్, ప్రకాష్, శంకర్, సునీల్, లాలుసింగ్, సత్యనారాయణ, డోర్సింగ్, బాబాజీ, అన్నాజీ, లక్ష్మి, శోభ పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో బాధ్యత పెరుగుతుంది : ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉద్యోగంలో పదోన్నతితో ఉద్యోగి బాధ్యతను మరింత పెరుగుతుందని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఏఆర్ ఎస్ఐగా పదోన్నతి పొందిన ఐదుగురు హెడ్ కానిస్టేబుళ్లను పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు టి.స్వామి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతుకు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.20 వేలు ఇవ్వాలని టీడీపీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ రాజారెడ్డి డిమాండ్ చేశారు. వర్షాల వల్ల కూలిపోయిన ఇండ్లను వెంటనే నిర్మించి, కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలకు చాలా మంది రైతులు పంటలు నష్టపోయారని బాధిత రైతులకు పరిహారం అందించి, ఆయా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎండీ రఫీక్, నాయకులు రాజేశ్వర్, ప్రభాకర్, నరేందర్ ఉన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని 12వ వార్డు సుభాష్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం ద్వారా నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో మున్సిపల్ కౌన్సిలర్ పౌజియ బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలిచ్చే తల్లులు సరైన పోషకాహారాలు తీసుకుంటూ, పిల్లలకు తల్లి పాలే శ్రేయస్కారమని అన్నారు. పసి పిల్లలకు సరైన పోషకాలు తల్లి పాలతోనే అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా పోషకాహారం, బాలామృతం తల్లులకు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరోజ, మమత, ఏఎన్ఎం పద్మ, లావణ్య, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

7న జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీని పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వనం సత్యనారాయణ, ఆడెపు తిరుపతి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న అధికారికంగా ప్రకటించినట్లు తెలిపారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పద్మశాలి కులస్తులు భారీ ద్విచక్ర మోటారు వాహన ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు బొద్దుల మల్లేష్, కృష్ణ, కొండకుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.2కోట్ల నిధులకు హామీ

నవతెలంగాణ-బోథ్

శిథిలావస్థలో ఉన్న బోథ్ తహసీల్దార్ కార్యాలయానికి రూ.2కోట్లు మంజూరుకు హామి ఇచ్చినట్టు మాజీ మంత్రి గోడం నగేష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.48.25లక్షలు మంజూరు అయిన నిధులు సరిపోవడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి కార్యాలయ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి 50 పడకల నుంచి 100 పడకలకు నిధులు మంజూరు చేసిందుకు అర్థిక శాఖ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి, ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ సహకార సంఘం అధ్యక్షుడు కధం ప్రశాంత్, ఎంపీటీసీ మిట్కరే రాజేశ్వర్, నాయకులు సాయన్న, శ్రీధర్‌రెడ్డి, నానం రమణ, పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత పడ్డ సంఘటన మావల మండలంలోని వాఘాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. రైతు గడ్డం విలాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెనులో అరక నడుస్తుండగా చెనులోని విద్యుత్ స్తంబాలకు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై మృత్యువాత పడిందని తెలిపారు. సుమారు ఎద్దు విలువ దాదాపు రూ.60 వేలు ఉంటుందని రైతు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం అందించి, రైతును ఆదుకోవాలని కోరారు.

ఆయుర్వేదంపై అవగాహన

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వాంకిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మాన్ సూన్ మెడికల్ క్యాంపు డాక్టర్ జే.గంగదాసు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్షకాలంలో వచ్చే వ్యాధుల గురించి, తగు జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. ఆయుర్వేద మందుల గురించి, ఏ సమయంలో ఎలాంటి భోజనం తీసుకోవాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, యోగ విశిష్టతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ మహేందర్, ప్రధానోపాధ్యాయులు శ్యామ్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కార్మిక గర్జన సభకు తరలిన మండల నాయకులు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో శుక్రవారం నిర్వహించిన కార్మిక గర్జన సభకు మండల నాయకులు తరలి వెళ్లారు. కార్మికుల సంక్షేమమవే తమ ధ్యేయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గంగన్న, బీడీ కార్మికులు, నాయకులు తరలి వెళ్లారు.

ఘనంగా పాయల శంకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో ఆయన నివాసం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పార్టీ నాయకులతో పాటు అభిమానులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. వారిని శంకర్ అభినందించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ముందుగా ఆలయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ పాయల శంకర్ జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ కులసంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, బోథ్ మండల కన్వీనర్ సుభాష్ సూర్య, నాయకులు భారే భోజన్న, రమణారెడ్డి, మానాల శేకర్, శ్రీనివాస్, సగ్గం దాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర

- అవినీతి మంత్రిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపాలి
- కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బోరిగాం, బోరిగాం తండా, వడ్డేపల్లి గ్రామాల్లో వస్తున్న మీ కోసం పేరుతో పాదయాత్రను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, మేనిఫెస్టోను వివరించారు. అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పెన్షన్ రాదని చెప్పే బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. 4 వేల పెన్షన్, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఎకరానికి రూ.15వేల పెట్టుబడి సాయం, నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. స్థానిక మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేని అసమర్థత మంత్రి అని దుయ్యబట్టారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బీఆర్ఎస్ నాయకులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కుటుంబ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి, అవినీతి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, సండే నాయకుడు మహేశ్వర్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సాదా సుదర్శన్, సర్పంచ్ మాదస్తు భీమన్న, మాజీ సర్పంచ్‌లు రామ్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఒడ్నం రాజేశ్వర్, నాయకులు ఈటెల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రమణరెడ్డి, రవీందర్‌రెడ్డి, సమ్మెట రవి, వినేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక...

మండల కేంద్రానికి చెందిన సుంకర గంగయ్య, నగేష్, సల్కమ్ పోశెట్టి, లింగయ్య, తోకల భీమేష్, బాబాపూర్ గ్రామానికి చెందిన అల్లవుద్దీన్, శ్రీహరిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

- నూతన మద్యం పాలసీ విధివిధానాల వెల్లడి
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలోని మూడు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని 40 దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలయ్యిందని, ఈనెల 4వ తేది నుంచి 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్యం టెండర్ల నూతన పాలసీ విధానం విధివిధానాలను వెల్లడించారు. ఈనెల 21 పట్టణంలోని రత్నా గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా పద్ధతిలో లైసెన్స్‌ల జారీ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 21 సంవత్సరాలు నిండినవారు టెండర్ వేయడానికి అర్హులని, ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈనెల 4 నుంచి 17 వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. చివరి రోజు 18న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మద్యం దుకాణములు దక్కించుకున్న వారు 21, 22 తేదీల్లో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ (1/6 వంతు) కచ్చితంగా ప్రభుత్వానికి జమ చేయాలని అన్నారు. నూతనంగా దుకాణములు పొందినవారు వారి వ్యాపారానికి డిసెంబర్ 1 నుంచి ప్రారంభించవచ్చని తెలిపారు.

దరఖాస్తుకు కావాల్సినవి..

జనరల్ కేటగిరిలో దరఖాస్తుదారు రెండు లక్షల డీడీతో పాటు మూడు పాస్‌ఫొటో సైజ్ కలర్ ఫొటోలతో పాటు ఆధార్, పాన్‌కార్డులు జత చేయాలని అన్నారు. రిజర్వేషన్ పరిధిలోకి వచ్చేవారు అదనంగా క్యాస్ట్ సర్టిఫికెట్‌తో పాటు ట్రైబల్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఇచ్చోడ సీఐ రాజమౌళి, ఉట్నూర్ సీఐ మహేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ టవర్ల నిర్మాణం స్థల పరిశీలన



నవతెలంగాణ-కడెం

మండలంలోని గంగాపూర్, ఖానాపూర్ మండలంలోని సోమరిపేట్, గ్రామాల సమీపంలో కడెం నది వాగు అటు ఇటు పక్కన రెండు విద్యుత్ టవర్ల నిర్మాణం కోసం స్థలాన్ని శుక్రవారం నిర్మల్ విద్యుత్ శాఖ ఎస్ఈ చౌహాన్ పరిశీలించారు. గత కొన్ని ఏండ్ల నుంచి పై గ్రామాలలో విద్యుత్తు టవర్ లేకపోవడంతో భారీ వర్షాలతో వరదలతో తరచు గంగాపూర్, సోమరిపేట్ గ్రామ ప్రజలకు తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. దీంతో విద్యుత్ శాఖాధికారులు రెండు టవర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. టవర్లను యుద్ధ ప్రాతిపాధికన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఎస్ ఈ చౌహాన్ ఆదేశించారు. రైతులు తమ విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని కోరారు. కెపాసిటర్లు బిగించడం వలన విద్యుత్ ఆదా అవుతుందని కరెంట్ మోటర్లు కాలిపోవని అన్నారు. వినియోగదారులు రైతులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల గురించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు తమ విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ నిర్మల్ డీఈ నాగరాజ్, ఖానాపూర్ ఏడీఈ కేశెట్టి శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సీడీపీఓ శారద, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ పరిశీలించారు. ఈనెల 7వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల భాగంగా గర్భిణీ, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ముందుగా అంగన్‌వాడీ టీచర్లు గర్భిణీ బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శీలా బాయి, సంగీత, సుభద్ర, సంగీత ఉన్నారు.